# 59

# పట్టణము: దేవుని "వివాహమాడిన" పట్టణము

## (యెషయా 62)

62వ అధ్యాయం దానికి ముందటి అధ్యాయంలో మొదలైన ఆలోచనలతో కొనసాగుచు ముగియుచున్నది. కుమ్రాన్ (lQIsa)లో లభించిన యెషయా గ్రంథం యొక్క సుప్రసిద్ధ వ్రాతప్రతులచుట్ట ఈ విభాగమునకు ముందును మరియు దాని తరువాతను ఎడముల నిచ్చుట ద్వారా 61వ మరియు 62వ అధ్యాయమును ఒకే సముదాయము లోనికి చేర్చుచున్నది.[1]

### ఆమె వివాహము (62:1–5)

61వ అధ్యాయంలో గల చిట్టచివరి (10, 11 వచనాలు) విభాగంలోని మనఃరుక్తమగుచు విపులీకరింపబడింది. ఆనందించుటకు గల హేతువులుగా పెండ్లి కుమార్తె మరియు పెండ్లి కుమారుడు, వెలుగు, నీతి, రక్షణ, వేధింపుల నుండి విడుదల, మరియు పునరుద్ధరణ నివేదింపబడినవి.

> సీయోను నీతి సూర్యకాంతివలె కనబడువరకు
> దాని రక్షణ దీపమువలె వెలుగుచుండువరకు
> సీయోను పక్షమందు నేను మౌనముగా ఉండను
> యెరూషలేము పక్షమందు నేను ఊరకుండను.
> జనములు నీ నీతిని కనుగొనును
> రాజులందరు నీ మహిమను చూచెదరు
> యెహోవా నియమింపబోవు క్రొత్తపేరు నీకు పెట్ట బడును.
> నీవు యెహోవాచేతిలో భూషణకిరీటముగాను
> నీ దేవునిచేతిలో రాజకీయ మకుటముగాను ఉందువు.
> విడువబడినదానివని ఇకమీదట నీవనబడవు
> పాడైనదని ఇకను నీ దేశమునుగూర్చి చెప్పబడదు
> హెఫ్సీబా అని నీకును బ్యూలా అని నీ భూమికిని
>     పేళ్లు పెట్టబడును.
> యెహోవా నిన్ను గూర్చి ఆనందించుచున్నాడు
> నీ దేశము వివాహితమగును.
> యౌవనుడు కన్యకను వరించి పెండ్లిచేసికొనునట్లు
> నీ కుమారులు నిన్ను వరించి పెండ్లిచేసికొనెదరు
> పెండ్లికుమారుడు పెండ్లికూతురినిచూచి సంతోషించునట్లు
> నీ దేవుడు నిన్ను గూర్చి సంతోషించును.

59:1 మరియు 60:3, 19లో పేర్కొనబడిన "కాంతి" "ప్రకాశము" కనబడుటకు, దేవుడు ప్రజల జీవితాల్లో కార్యములు చేయుచుండుట కారణమై యున్నట్లుగానే, 59:9లో పేర్కొనబడిన "ప్రకాశము" కనబడకుండుటకు అన్యాయము మరియు అవినీతి కారణములై

యున్నవి. మన "ప్రకాశము" మనలో స్వతఃస్సిద్ధముగా లేదు; మన జీవితాల్లో అది దేవుని మహిమ యొక్క ప్రతిబింబమై యున్నది. అదే విధముగా, రక్షణ దేవుని కృపాకార్యమై యున్నది. గనుక మనము ఆయన చిత్తమునకు విధేయులమై ఆయన అనుగ్రహించు రక్షణకు వినయపూర్వకముగాను కృతజ్ఞతతోను సమర్పించుకొనుచున్నాము.

"జనములు" మరియు "రాజులు" ప్రజల "నీతి"ని మరియు "మహిమ"ను చూచెదరని దేవుడు సెలవిచ్చాడు (వచనం 2). ఇంకా, వారు ఆయన తానే నియమించు "ఒక క్రొత్త పేరుతో పిలువబడుదురు" అని కూడ చెప్పాడు. మెస్సీయా మన జీవితాల్లో చేసే కార్యము మన పరపతి మరియు శీలములో ఒక మార్పు కలుగజేస్తుంది. మధ్యధరా సముద్రము మరియు భారత దేశానికి మధ్య, ఆసియాకు నైరుతి దిక్కున గల దేశాలయందంతటను నామము మరియు శీలము ఒకదానితో మరొకటి అతి సన్నిహితమైన సంబంధము కలిగియున్నవి; ఇది అతని శీలములో ఒక మార్పును నియమించుటకు ఎవరి నామమైతే "అబ్రాము"గా నుండినది "అబ్రాహాము"గా మార్చబడినదో అతని కాలము నుంచి కూడ ఇది వాస్తవమై యుండినది.[2]

దేవుని వాగ్దానము కొనసాగుచున్నది: "నీవు యెహోవా చేతిలో భూషణకిరీటముగాను నీ దేవుని చేతిలో రాజకీయ మకుటముగాను ఉందువు" (వచనం 3). "భూషణము"నకు వాడబడిన అదే పదము 60:19లో "మహిమ"గా "భూషణము" అనువదింపబడినది. ప్రజలు ఆయనను విశ్వసనీయముగా సేవించుట ద్వారా దేవుని మహిమను ప్రతిబింబించుచుందురు.

సీయోను పట్టణము ప్రాచీన కాలములో "విడువబడినది" లేక "పాడైనది" అను పేరుతో సంబోధింపబడినది (వచనం 4). ఇదే సీయోను యొక్క క్రొత్త పేరు, "నాకు ఇష్టురాలు"; ("హెఫ్సీబా" KJV) లేక "వివాహమాడిన"; ("బ్యూలా" KJV) అయి యున్నది. ఈ పేర్లు దేవునికిని సీయోను పట్టణమునకును మధ్య సన్నిహిత సంబంధము కలదని సూచించుచున్నవి.

దీనికి ముందటి అధ్యాయంలో గల వివాహమును గూర్చిన అలంకారిక ప్రయోగం సీయోనునకును దేవునికిని మధ్య గల సంబంధమును వ్యక్తము చేయుటకు 5వ వచనము మొదలుకొని కొనసాగుచున్నది. సంఘమునకును యేసు క్రీస్తునకును మధ్య గల సంబంధమును వర్ణించుటకు ఎఫెసీయులకు 5:22–33లో ఇదే అలంకరికం ఉపయోగింపబడింది.

### ఆమె భద్రత (62:6–9)

యెరూషలేమా, నీ ప్రాకారములమీద నేను కావలి
    వారిని ఉంచియున్నాను
రేయైన పగలైన వారు మౌనముగా ఉండరు.
యెహోవా జ్ఞాపకకర్తలారా, విశ్రమింపకుడి
ఆయన యెరూషలేమును స్థాపించువరకు
లోకమంతట దానికి ప్రసిద్ధి కలుగజేయువరకు
ఆయనను విశ్రమింపనియ్యకుడి.
తన దక్షిణ హస్తము తోడనియు బాహుబలము తోడనియు
యెహోవా ఈలాగున ప్రమాణము చేసెను
–నిశ్చయముగా ఇకను నీ ధాన్యమును నీ శత్రువులకు

ఆహారముగా నేనియ్యను
నీవు ప్రయాసపడి తీసిన ద్రాక్షారసము అన్యులు త్రాగరు.
ధాన్యము కూర్చినవారే దాని భుజించి యెహోవాకు స్తుతి చెల్లింతురు
పండ్లు కోసినవారే నా పరిశుద్ధాలయమంటపములలో దాని త్రాగుదురు.

"కావలివారు" (వచనం 6) ఎన్నడును "మౌనముగా" ఉండకూడదు. దానికి బదులుగా, వారు ఎడతెరపిలేకుండా దేవుని జ్ఞాపకమును ప్రజలకు గుర్తు చేయుచుండవలెను. ఈ వచనము భౌతిక ఇశ్రాయేలులోని ప్రవక్తలను మరియు నాయకులను సూచించుచున్నదా? లేక క్రొత్త నిబంధనలో ఉపయోగింపబడిన "అపొస్తలులు … ప్రవక్తలు … సువార్తీకులు … కాపరులు … ఉపదేశకులు" వంటి ఏదో అర్థమిచ్చుచున్నదా? (ఎఫెసీయులకు 4:11–13)?[3]

దేవునికిని ప్రజలకును వర్తించు "విశ్రమము" (వచనం 7) ఆయన ఉద్దేశించిన రక్షణ మరియు పునఃరుద్ధరణ కార్యములను ఆయన నెరవేర్చినప్పుడు మాత్రమే దొరుకుతుంది. ఆమె శత్రువులు ఆమె యొక్క ధాన్యమును మరియు ద్రాక్షారసమును ఇకముందెన్నడును దోపిడీ చేయరు ఏలయనగా, దేవుని కాపుదల ("దక్షిణ హస్తము" మరియు "బాహుబలము"; వచనం 8) వారిని చుట్టుముట్టి యుండును. దేవుని దీవెనలు అనుభవించినవారు ఆయనకు స్తుతి చెల్లించెదరు (వచనం 9).

## ఆమె యొక్క నూతన ప్రతిష్ఠ (62:10–12)

గుమ్మములద్వారా రండి రండి
జనమునకు త్రోవ సిద్ధపరచుడి
రాజమార్గమును చక్కపరచుడి చక్కపరచుడి
రాళ్లను ఏరి పారవేయుడి
జనములు చూచునట్లు ధ్వజమెత్తుడి
ఆలకించుడి, భూదిగంతములవరకు
యెహోవా సమాచారము ప్రకటింపజేసియున్నాడు
ఇదిగో రక్షణ నీయొద్దకు వచ్చుచున్నది
ఇదిగో ఆయన ఇచ్చు బహుమానము ఆయనయొద్దనే యున్నది
ఆయన ఇచ్చు జీతము ఆయన తీసికొని వచ్చుచున్నాడని
సీయోను కుమార్తెకు తెలియజేయుడి.
పరిశుద్ధప్రజలనియు యెహోవా విమోచించిన వారనియు
వారికి పేరు పెట్టబడును.
యెరూషలేమా, ఆశింపతగినదానవనియు విసర్జింపబడని
పట్టణమనియు
నీకు పేరు కలుగును.

10వ వచనము మొదలుకొని 12వ వచనము వరకు గల భాష మనకు దీనికి ముందటి అధ్యాయాల ద్వారా ఇదివరకే బాగా తెలిసినదై యున్నది. "రాజమార్గము"[4] మరియు "ధ్వజము"[5] (వచనం 10) ఈ రెండు కూడా, 11వ అధ్యాయంలో ఉన్నట్లుగానే, మెస్సీయా

సంబంధిత ఉద్దేశమునకు నిదర్శనములై యున్నవి. ఇక్కడ, మనము మెస్సీయా సంబంధిత రాజ్యమును మరియు అది ప్రపంచమంతటిపైనను చూపగల ప్రభావమును చూచుచున్నాము. రాజమార్గము దేవుని యొద్దకు చేరుకొనుటకైన ప్రవేశ సౌలభ్యానికి సూచనగా ఉన్నది. ఆయన తన ధ్వజమును, లేక సంకేతమును ఎత్తి, తన ప్రజలను భూదిగంతముల నుండి తన యొద్దకు పోగుచేసికొనును.

దేవుడు విశ్వవ్యాప్తముగా ఒక చాటింపు చేసాడు: "ఇదిగో, నీ రక్షణ వచ్చుచున్నది" (వచనం 11). సెప్టువజింట్ ఈ పదజాలమును, "ఇదిగో, నీ రక్షకుడు వచ్చుచున్నాడు" అని అనువదించుచున్నది.[6] ఇది సరైన అవగాహనయై యున్నది ఏలయనగా ఏకవచనములో నున్న పుంలింగ సర్వనామములు ఈ వచనములో వెనువెంట వచ్చుచున్నవి. యేసు తన పరిచర్య ముగింపగుచుండిన రోజుల్లో విజయోత్సవముతో యెరూషలేములోనికి ప్రవేశించుట ఈ ప్రవచనమును నెరవేర్చుచున్నది (మత్తయి 21:5ఎ).

"పరిశుద్ధ ప్రజలు" మరియు "యెహోవా విమోచించినవారు" మొదలగు పదజాలములు (వచనం 12; 61:6 చూడుము) క్రొత్త పేరు మరియు ప్రజలు దేవునితో కలిగియున్న సంబంధమును సూచించు ప్రతిబింబములై యున్నవి. వారు "ఆశింపతగినది," "విసర్జింపబడని ఒక పట్టణము" అని పిలువబడవలసినవారై యుండిరి. వారు వారిని "విసర్జించని" దేవుని చేత "ఆశింపబడినవారై" యుండిరి.

సూచనలు

[1]మృత సముద్ర వ్రాతప్రతుల మొదటి చుట్ట ఖుమ్రాన్‌లోని ఒక గుహలో ఎడారివాసియైన ఒక అరబ్బు పిల్లవానిచేత 1947లో కనుగొనబడినది. మృత సముద్ర వ్రాతప్రతుల చుట్టలు ఆనాడుండిన పాత నిబంధన వాక్యభాగములకు సంబంధించిన అత్యంత పూర్వకాలపు చేతి వ్రాత ప్రతులై యున్నవి. సేకరింపబడిన దీనిలో ఉండిన యెషయా గ్రంథం ప్రతి (నకలు), అదివరకు ఎప్పుడైనను ప్రసిద్ధముగా తెలిసియుండిన ఏ చేతి వ్రాత ప్రతి కంటెను కనీసము ఒక వెయ్యి సంవత్సరముల పురాతనమైనదై యుండినదని కనుగొనబడినది, అట్లయినప్పటికిని అది ఈనాడు యెషయా గ్రంథం ఎలా ఉన్నాదో ఆనాడు కూడ అలాగే ఉండినది. (John H. Tullock, *The Old Testament Story*, 3d. [Englewood Cliffs, N.J.: Prentice Hall, 1992], 18–19, 382.) [2]ఆదికాండము 17:4, 5; చూడుము 17:15, 16; 35:9–11, 16–18 కూడ చూడుము. [3]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 498. [4]యెషయా 11:16; 19:23; 35:8; 40:3 పోల్చి చూడుము. [5]62:10ను; 11:12; 13:2; 18:3; 49:22తో పోల్చి చూడుము. [6]సెప్టువజింట్ LXXలో "Idou ho soter soi paragegonen" అని వ్రాయబడి యున్నది.

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

### ❖❖❖ ఒక క్రొత్త పేరుతో పిలువబడుట ❖❖❖
### (అధ్యాయం 62)

పాత నిబంధన ప్రవచనాలు తరుచుగా ద్వంద్వ అర్థాలు కలిగియున్నవి: ఒక ప్రవచనము అది పలుకబడిన దినానికి వర్తించును మరియు మరొకటి ముందున్న చాలా రోజులకు వర్తించును. 62వ అధ్యాయం రాబోయే చాలా రోజులకును తక్షణమునకును అన్వయింపదగు అర్థమును కలిగియున్న ఒక వివరణాత్మకమైన ప్రవచనాన్ని నివేదించుచున్నది. అది

యెరూషలేమును పునఃస్థాపనము చేయుట మరియు క్రైస్తవత్వము ప్రవేశించుట గూర్చిన అన్వయింపును కలిగియున్నది.

ఒక క్రొత్త రోజు రాబోవుచున్నదనునది ప్రవచనము యొక్క అసలు విషయమై యున్నది. ఆ సమయంలో, క్రొత్తదనము ప్రవేశించు ఆ రోజున, యెరూషలేము ఎంతో వ్యత్యాసముగా నుండును – ఎంత గొప్ప వ్యత్యాసమంటే, వాస్తవమునకు, ఆమె ఒక క్రొత్త పేరుతో పిలువబడును. ఇంతేగాక కలుగజేయబడు నూతన జీవము మరియు నెలకొల్పబడు నూతన పరిస్థితులనుబట్టి ఒక నూతన నియామకము అవసరమగును. ప్రవచనమును దూర దృష్టితో చూస్తూ, క్రైస్తవ్యం ప్రవేశించి అది మనలను నూతనమైనవారిగా ఎలా చేసినదో మరియు మనకు ఒక క్రొత్త పేరును ఎలా ఇచ్చినదో తెలిసికొందాము.

*మనము ఇక మీదట "అందహీనులము" అని పిలువబడము. మన క్రొత్త పేరు, "అందమైనవారు"* అయియుండును. మన గూర్చి, "నీవు యెహోవా చేతిలో భూషణ కిరీటముగాను, నీ దేవుని చేతిలో రాజకీయ మకుటముగాను ఉందువు" అని చెప్పబడును (వచనం 3). పాపమను మన మురికి గుడ్డలకు బదులుగా శోభాయమానమైన నీతి వస్త్రములు మనకు ధరింపజేయబడును. మన విమోచకుడు వచ్చి మనలను చేర్చుకొని మనలను నూతనమైన వారిగా చేసియున్నాడు. ఇప్పుడు ఇతరులు మన నీతిని చూచెదరు, రాజులు సహితము మన మహిమ గూర్చి సాక్ష్యమిచ్చెదరు.

*మనము ఇక మీదట "విసర్జింపబడినవారు" అని పిలువబడము. ఇప్పటి నుంచి మనము "దేవునితో కూడ ఉన్నవారు"* అని తెలియబడుదుము. "విడువబడినదానివని" ఇక మీదట నీవనబడవు; "పాడైనదని" ఇకను నీ దేశమును గూర్చి చెప్పబడదు; కానీ నీవు "నాకు ఇష్టురాలు అని పిలువబడుదువు" అని యెషయా రచించాడు (వచనం 4ఎ). అంధకారమయమైన రాజ్యము, అపవాది యొక్క అధికారం నుండి దేవుని ప్రియ కుమారుని రాజ్యమునకు మనము స్థానచలనము గావింపబడినాము (కొలొస్సయులకు 1:13). యేసు క్రీస్తు ద్వారా గాఢముగా సమాధానపడగలుగుట సమకూడినది, ఏలయనగా "ఆయన ద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను, పరలోకమందున్నవైనను వాటినన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధానపరచుకొనవలెనని" తండ్రి ఏర్పరచుకొన్నాడు (కొలొస్సయులకు 1:20).

*మనము ఇక మీదట "అవివాహితులు" అని పిలువబడము. మనము "వివాహితులము."* "యెహోవా నిన్ను గూర్చి ఆనందించుచున్నాడు, నీ దేశము 'వివాహితమగును' " అని యెషయా చెప్పుచున్నాడు (వచనం 4బి).

మనము దేవునితో ఐక్యము చేయబడితిమి; ఒక యౌవన పెండ్లికుమారుడు తన పెండ్లికుమార్తె గూర్చి ఆనందించునట్లు, దేవుడు మనల గూర్చి ఆనందించును (వచనం 5). మనలో, దేవుని వాక్యము నెరవేరినది: " 'పరిశుద్ధ ప్రజలనియు' 'యెహోవా విమోచించినవారనియు' వారికి పేరు పెట్టబడును. యెరూషలేమా, 'ఆశింపతగినదానవనియు' 'విసర్జింపబడని పట్టణమనియు' నీకు పేరు కలుగును" (వచనం 12).

మనము అత్యున్నతమైనటువంటి జీవన శైలి కలిగియున్నాము, ఏలయనగా మనము దేవుని శక్తిమంతమైన అధికారము మరియు కృప గల హస్తము నీడన జీవించుచున్నాము. దేవుడు తన ప్రజల గూర్చి మౌనముగా ఉండడు. ఆయన ప్రజలు ఆయనకే చెందియుండి

ఆయన అనుగ్రహించు జీవమును, ఆయన చూపు ప్రేమను, మరియు ఆయన నాయకత్వము క్రింద ఉంటున్నవారనియు భూదిగంతములు తెలిసికొనునట్లు ఆయన చేయును. మనము ఆయనతో నూతన సంబంధము మరియు ఆయనతో నూతన జీవము కలిగియున్నాము గనుక, మనకు దేవుని నోట నుండి వెలువడిన ఒక క్రొత్త పేరు పెట్టబడినది.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ ఇశ్రాయేలు యొక్క క్రొత్త పేర్లు ❖❖❖
### (62:1-5)

యెషయా 62వ అధ్యాయంలో, దేవుడు తన ప్రజలకు ఒక క్రొత్త పేరు పెట్టాడు. "యెహోవా నియమింపబోవు క్రొత్త పేరు నీకు పెట్టబడును" అని ఆయన సెలవిచ్చాడు (వచనం 2). ఈ వాక్యభాగము "క్రైస్తవుడు" అను పేరును సూచించుచున్నదని అనేకమంది చదువరులు మొదట అనుకొంటారు. ఏది ఏమైనా, ఈ వాక్య భాగమును చదువుకొంటూ ఇంక కొంచెము ముందుకు వెళ్లినట్లయితే, అది వేరొక విషయమై యున్నదని మనము గమనిస్తాము. "హెప్సీబా" అని నీకును "బ్యూలా" అని నీ భూమికిని పేళ్లు పెట్టబడును; యెహోవా నిన్ను గూర్చి ఆనందించుచున్నాడు, నీ దేశము "వివాహితమగును" అని నాలుగవ వచనం సెలవిచ్చుచున్నది. KJV "Hephzi-bah": "Haphzi" అనగా, "నాకిష్టురాలు" అని అర్థం, "b": "లో" "లోపల" అను అర్థమిచ్చు preposition విభక్తి ప్రత్యయమై యున్నది, "ah" స్త్రీలింగమును సూచించు ముగింపై యున్నది. "బ్యూలా" అనునది "వివాహితులు"నకు హెబ్రీ పదమై యున్నది. "ఓ బ్యూలా ల్యాండ్" అను పాట ఒకటున్నది.

ఇశ్రాయేలీయులు దేశబహిష్కృతులు కాబోవుచుండిరి, గనుక దేవుడు వారిని ప్రేమించుట లేదని జనములు చెప్పుకొనుచుండును. ఏది ఏమైనా, ప్రాథమికంగా, "నేను మిమ్ములను ఇంటికి తీసికొని వచ్చెదను. మీరు ఇక ఎన్నటికిని 'విసర్జింపబడినవారు' అని పిలువబడరు. మీరు 'హెప్సీబా' అనియు 'బ్యూలా' అనియు పిలువబడుదురు" అని దేవుడు సేలవిచ్చాడు. ఆయన తన ప్రజలను వారి స్వదేశమునకు తీసికొని వచ్చి అచ్చట వారిని ఆశీర్వదించవలెననునది దేవుని ఉద్దేశమై యుండినది.